కర్నూలు | నంద్యాల వార్త

4 జూలై , 2023 మంగళవారం పేజీలు 4

స్పందనతోనే సత్వర న్యాయం : జిల్లా ఎస్పీ

: విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..

కర్నూలు క్రైమ్,జూలై,03,ప్రభాతవార్త ఃి

స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 114 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఆదోని మార్కెట్ యార్డులో డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశారని ఎదురూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు ఫిర్యాదు చేశారు.సాగులో ఉన్న మా పోలాన్ని ఆన్‌లైన్‌లో తమ పేరు మీద నమోదు చేసుకుని నా పై దౌర్జన్యం చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని గోనేగండ్ల మండలం పెద్దనేలటూరు గ్రామానికి చెందిన సుందర్ రాజు ఫిర్యాదు చేశారు.108 ప్రభుత్వ సర్వీస్ వాహనాలకు ఒక వ్యక్తి రెండు నెలల నుండి 7702230785నెబర్ నుండి పలు సార్లు ఫోన్లు చేస్తూ రోడ్డు ప్రమాదాలు కేసులు జరిగాయని అబద్దాలు చెబుతూ 108 సేవకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు 108కు చెందిన నవీన్ కుమార్ మహేష్ ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో 5 లక్షలు లోన్ ఇస్తామని చెప్పి ఇన్సూరెన్స్ జీఎస్టి చార్జీల పేరుతో డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఒర్వకల్లు మండలం ఉయ్యాల వాడ గ్రామానికి చెందిన భారతి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఆఫీసులో సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తా మని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశాడని కర్నూలు మండలం ఈ తాండ్రపాడు గ్రామనికి చెందిన నాభూషణం ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరి స్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ యుంగధర్ బాబు,లీగల్ అడ్వజైర్ మల్లికార్జున రావు సిఐలు తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా బీటి నాయుడు ప్రమాణస్వీకారం..!

- భారీగా తరలివచ్చిన జిల్లా నాయకులు, కార్యకర్తలు

కర్నూలు న్యూసిటి, జూలై 3, ప్రభాతవార్తఃి

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బీటి నాయుడు ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వ హించారు. సోమవారం దేవి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచే కాక రెండు జిల్లాల పార్లమెంటు నియోజకవర్గాల రాష్ట్ర పార్టీ ఇంచార్జీ వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టిడిపి నూతన జిల్లా అధ్యక్షుడితో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి హాజరైన అనంతపురం పార ్లమెంటు అద్యక్షులు కాల్వ శ్రీనివాసులు, హిందుపురం పార్లమెంటు అధ్యక్షులు కె పార్థసారధి, జాతాయ పార్టీ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్, జిల్లా పార్టి ప్రధాన కార్యదర్శి కె భూపాల్ చౌదరి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు టిజీ భరత్, కెఇ శ్యాంకుమార్, అకే పోగు ప్రభాకర్, తిక్కారెడ్డి, మీనాక్షీనాయుడు, కోట్ల సుజాతమ్మ, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పార్టీ పార్టీ కార్యదర్శులు పిజి నరసింహులుయాదవ్, నంద్యాల నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు, పోతురాజు రవికుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో పాల్గొన్న సభలో బీటి నాయుడు మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవిని దుర్వినియోగం చేయనని పార్టీకనుగుణంగా పనిచేస్తానని పార్టీకి అందరు సహకరించాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు మహానాడు సందర ్భంగా ప్రకటించిన మహాశక్తి సూపర్ సిక్స్ పథకాల గురించి ముఖ్యంగా మహిళలకు 18 సంవత ్సరాలు నిండిన వారికి ప్రతినెల రూ.1500లు, అమ్మవందనం పథకం కింద చదువుకునే ప్రతిఒక్కరికి సంవత ్సరానికి రూ.15 వేలు, సంవత ్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు జిల్లాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీటి కొళాయి. వంటివే కాక నిరుద్యోగ యువతకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి పథకాలే కాక, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం, పేదవారిని ధనికులను చేయడమే వంటి కార్యక్రమాల గురించి బస్సుయాత్ర ద్వారా వివరించెందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని జగన్ ఇప్పటికే లక్షల కోట్లలోకి అప్పుల్లోకి నెట్టారని లోటులోఉన్న మన రాష్ట్రాన్ని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిగమించి పరిపాలన సాగించారని గుర్తిచేశారు. ఈవిషయం బస్సుయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు అనుబంధ కమిటీ అధ్యక్షులు ఎస్ అబ్బాస్, కెఇ జగదీష్, డి జేమ్స్, సత్థం రామకృష్ణుడు, అల్తాప్ ఉశేన్, ముంతాజ్, పి హనుమంతరావు చౌదరి, నరసింహులు, బాబురావు, ఆదిశేశిరెడ్డి, ఉమాపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మబ్బుపెడుతున్న మబ్బులు..!

- పడని చినుకు..రైతు కంటికి రాని కునుకు..
- ఆరుద్ర కార్తె ముగుస్తున్నా వర్షించని మేఘం..
- 'నైరుతి' కోసం రైతుల ఎదురుచూపు..
- వర్షాల ఆలస్యంతో ముందస్తు సాగుకు గ్రహణం..

కోసిగి, జూన్ 3, ప్రభాతవార్త

నైరుతి రుతుపవనాల జాడేలేదు.. తొలకరి జల్లుల పలకరింపు లేనే లేదు.. పొడిదుక్కుల్లోనే విత్తనాలు.. రోహిణి కార్తెలో విత్తనం నాటితే ఈ సమయంలో మొక్క మొలుస్తుందని, ఆ మొక్కలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉండి చీడ, పీడలను తట్టుకోవడంతో పాటు పంటలు దిగుబడులు కూడా గణనీయంగా వస్తాయని రైతులు నమ్ముతారు.. ఈ నేపథ్యంలో రోహిణీ కార్తె ప్రారంభం కాగానే జిల్లాలో చాలా ప్రాంతాల్లో రైతులు పొడి దుక్కుల్లోనే పత్తివిత్తనాలు వేశారు. ఎప్పటిలాగే వర్షాలు పడితే మొలకలు వస్తాయన్న ఆశతో ఎదురు చూస్తున్నారు.. కానీ రుతుపవనాలు రాక ఆలస్యమై వానలు రాక.. ఆ విత్తనాలు మట్టిలోనే పొట్టిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.. ఈ ఏడాది జూన్ నెల ఆరంభం నుంచి నైరుతిరుతుపవనాలు ఇదిగో, అదిగో వస్తాయని శాస్త్రవేత్తలు చూపిస్తున్నా వర్షం జాడ లేకపోయింది.. జూన్ అంతటికి కనీసం నాలుగు సెంటిమీటర్లు వర్షపాతం నమోదు కాలేదు.. కానీ బోర్లు, బావుల నీటి ఆధారం ఉన్నరైతులు విత్తనం నాటిన రెండు మూడు రోజుల వ్యవధిలోనే తడులు మళ్లించే ప్రయత్నం చేస్తున్నా.. ప్రస్తుతం వేడి తీవ్రతకు ఆ ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు.. అక్కడక్కడ రైతులు భయంతోనే పత్తి మొలకలకు వచ్చిన తెగుళ్లు, అలాగే మొలక పెరగక పోవడంతో వాటిని దున్నేస్తున్నారు.. ఈ వానాకాలం సీజన్ ప్రారంభంలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.. రుతుపవనాలు రాకపోవడంతో వానాకాలం పంటల సాగు మరింత వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంకా ఎండ తీవ్రతకు వేడి తగ్గలేదు.. వాతావరణం కూడా చల్లబడలేదు.. దీంతో చినుకు జాడలేదు. కొన్ని ప్రాంతాల్లో పొలాలు సైతం పదును కాలేదు..విత్తనం పడలేదు.. దీంతో రైతు కనురెప్పకు కునుకు రావడం లేదు.. జూన్ నెల పూర్తి అయిపోయి జూలై నెల వచ్చినప్పటికి ఇంకా తొలకరి రాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.. చినుకు రాలదు.చింత తీరదు..అని రైతులు నిట్టూర్పుతున్నారు..వర్షాలు సకాలంలో వచ్చిఉంటే పంట భూముల్లో సేద్యాన్ని పూర్తి చేసుకుని పంట సాగుకు సమాయత్తం కావాల్సి ఉండేదని రైతులు పేర్కొంటున్నారు.. ఏది ఏమైనా ఈ ఏడాది జూన్ వెళ్లినా వర్షం జాడలేకపోవ డంతో రైతుల్లో ఆందోళన నెలకుంది.. ఈ ఏడాది తగినంతగా వర్షాలు కురు స్తాయా లేదా ఏలా ఉంటాయో ఆ కాలమే నిర్ణయించాలని ఆశతో ఆకాశం వైపు ఎదురు చూస్తునే ఉన్నారు..

"నైరుతి రుతుపవనాల జాడేలేదు.. తొలకరి జల్లుల పలకరింపు లేనేలేదు. సూర్య ప్రభావంతో తగ్గని వేడి..ఈ పరిస్థితులు కర్నూలు జిల్లాలో నెలకున్నాయి.. ఏటా జూన్ మొదటి వారంలోనే కురిసే తొలకరి వర్షాలు.. జూలై నెల వచ్చినా పత్తాలేకుండా పోయాయి.. మొట్టపంటల సాగు కోసం రైతాంగం ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి నెలకుంది.. ఎప్పటి లాగే వర్షాలు పడితే మొలకలు వస్తాయన్న ఆశతో ఎదురు చూస్తున్నారు.. కానీ మబ్బులు రైతులను మభ్యపెడుతున్నాయి.. రుతుపవనాల రాక ఆలస్యమై వానలు రాక,, విత్తిన విత్తనాలు మట్టిలోనే పొట్లిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు"..

శ్రీమఠంలో ఘనంగా.. మృత్తిక సంగ్రహణ మహోత్సవం

- తులసివనంలో పీఠాధిపతి పూజలు
- మృత్తికతో బృందావనం అలంకరణ

మంత్రాలయం,జూలై 3,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మృత్తిక సంగ్రహణ మహోత్ స్నవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఆషాఢ శుద్ధ పూర్ణిమ సందర్భంగా ఈ మహోత్ స్నవం నిర్వహించారు.శ్రీమఠ ం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలోఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా తులసివనంలో మృత్తికకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తులసివనంలో మృత్తికను సేకరించి సువర్ణపల్లకిసేవలో శ్రీమఠంలోకి మృత్తికను తీసుకువచ్చారు.ఈ మృత్తికను పవిత్ర తుంగభద్ర నదీ జలాలతో అభిషేకించారు.ఈ మృత్తికను శ్రీ రాఘవేంద్ర స్వామిబృందావనానికి అలంకరించారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో మేనేజర్‌లు ఎసికె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి : జిల్లా కలెక్టరు

నంద్యాల, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధిఃి

జిల్లాలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్‌సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసి టి నిశాంతి, డిఆర్వో పుల్లయ్యతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వీసు రిక్వెస్టులను వెంటనే క్లియర్ చేసి నివేదికలను అప్లోడ్ చేయాలని నియోజకవర్గ అధికారులను, మండల అధికారులను ఆదేశించారు. చాగలమర్రి, దొర్నిపాడు, రుద్రవరం, శిరివెళ్ల, బనగానపల్లె, బేతంచెర్ల, అవుకు తదితర మండలాల్లో సర్వీసు రిక్వెస్టులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని క్లియర్‌చేయాలని ఆదేశించారు. స్పందనలో స్వీకరించిన ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేసి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కార వేదికలో కొన్ని గోస్పాడు మండలం సాంబవరం గ్రామానికి చెందిన ఎస్సీ రైతులకు 200 సాగుచేసుకుంటున్నామని పొలం పండించుటకు, మురుగునీరు పోవుటకు గతంలో ఉన్న 150 మీటర్ల పొడువు, నాలుగు మీటర్ల వెడెల్పు గల కాల్వను కొంతమంది వ్యక్తులు పూడ్చివేశారని కాల్వను పునరుద్ధరించాలని కోరారు. నంద్యాల మండలం కానాల నివాసి పెద్ద ఓబులేసు తనకు సర్వేనం. 655లో 66.5 సెంట్ల భూమి ఉందని దీని గత నాలుగు సంవత ్సరాలుగా అన్‌లైన్ చేయకుండా సతాయిస్తున్నారని ఫిర్యాదుచేశారు. ఆళ్లగడ్డ మండల నివాసి సుప్రియ తన భర్త శ్రీకాంత్ 2 సంవత ్సరాల క్రితం ప్రమాదంలో మరణించారని ఇంతవరకు వైయస్ఆర్ భీమాకు సంబంధించిన పరిహారం రూ.5 లక్షలు అందలేదని పరిహారం ఇప్పించాలని కోరారు. ఇంకా ఈకార్య క్రమంలో 205 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి ధరఖాస్తులు స్వీకరించారు.

శాకాంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

మహానంది, జూలై 3, ప్రభాతవార్తఃి

ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరస్వామి సహిత కామేశ్వరీదేవి అమ్మవారు శాకాంబరీ సోమవారం అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని అధ్వర్యంలో ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి, మరియు దాతల అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం సోమవారం సోమవారం గురుపౌర్ణమి సందర ్భంగా క్షేత్రంలో శాకాంబరీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచా ్చరు. శ్రీకామేశ్వరీదేవి అమ్మవారికి వివిధ రకాల పండ్లు,షకాలతో అలంకరించి ఆలయ మండపం తోరణాలతో అలంకరించారు. దాతలు కూరగాయల ప్రసాద్, మరియు అదిలక్ష్మీ దంపతుల సహకారంతో కూరగాయాలతో ప్రదక్షణంగా ఆలయంలోకి తీసుకువచ్చి కూరగాయాలతో అష్టోత్తర పూజలు చేసి అనంతరం అమ్మవారికి శాస్త్రీయంగా సహస్రశాస్త్ర శాకార్చన అలంకార హారతులు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంగిశెట్టి మల్లిఖార్జున, ఆలయ వేదపండితులు అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులు.. సంతృప్తి చెందేలా న్యాయం

నంద్యాల క్రైం, జూలై 3, ప్రభాతవార్తఃి

ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా న్యాయం చేయండని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. సోమవారం బొమ్మలసత్రంలో గల జిల్లా పోలీస్‌కార్యయంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి పోలీస్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనలో 120 ఫిర్యాదులు అందాయి. జిల్లా పరిధిలోని విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చట్టపరిధిలోని ఫిర్యాదులను సత్వరమే పరిస్కరించాలని అధికారులను అదేశించారు.ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అధికారులు అదేశించారు. స్పందనకు సివిల్ తగాదాలు, అత్తారింటి వేదింపులు, ఉద్యోగం పేరుతో మోసాలు వంటి వాటికి సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. బనగానపల్లె, ఆళ్లగడ్డ ఎపీఎస్‌పిడిసిఎల్‌కు సంబంధించిన పనులను చేస్తున్నానని కొంతకాలంగా చేసిన చేస్తున్నామని చేసిన పనులకు బిల్లు ఇచ్చిన కాంట్రాక్టరు జెటి చంద్రుడు ప్రస్తుతం చేసిన పనులకు సంబంధించి రూ.24.24.751 బిల్లు ఇవ్వలేదని ఎన్‌జిఓ కాలనీకి చెందిన గంగవరం రమణారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కర్నూలు జిల్లా తాడ్రపాడు వద్ద గల శ్రీ అద్విఏజేన్సీ యోగ పిఇటి ట్రైనింగ్ చేసినా ట్రైనింగ్ సమయంలో ప్రభుత్వ పాఠశాల యందు ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2.50 లక్షలు సత్యనారాయణ, రతన్ రాజులకు డబ్బులు ఇవ్వడం జరిగిందని కానీ వారు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని గోస్పాడుమండలం చింతకుంట గ్రామానికి ఎన్ సువర్ణ ఎస్పీకి ఫిర్యాదుచేశారు. గడివేముల మండలం చిందుకూరు గ్రామానికి చెందిన ఎరమటం మల్లేశ్వరీ, మరి కొంత మంది మహిళలు బుదగ జంగాల కులానికి చెందిన భూత వైద్యులు ఈబూది రమణయ్య తన అవసరాలకు అస్తిని చూపి రూ.10 లక్షలు అప్పుతీసుకున్నారని తిరిగి డబ్బులు ఇవ్వమని అడిగితే రుద్రపూజ చేస్తాను, మిమ్ములను చేతబడిచేస్తానని బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఎస్‌బి డిఎస్పీ జెఇ సంతోష్, సిఐ దస్తగిరిబాబు సిబ్బంది ఉన్నారు.

వరదరాజ స్వామి ప్రాజెక్టుకు పోటెత్తిన వర్షపు నీరు..

: భారీ వరద రాకతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రాంత రైతులు.
: సంవత్సరాల తరబడి నిండని ప్రాజెక్టు అధిక వర్షాలతో భారీ వరద.

ఆత్మకూరు జులై 03 ప్రభాతవార్త :

మెట్ట భూములను మార్చే తడి భూములుగా మార్చే లక్ష్యంతో వరదరాజస్వామి ప్రాజెక్టును నిర్మించి రైతులకు రైతన్నలు సాగు చేసిన పంటలకు ఈ సాగునీరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జిల్లాలో వర్షాలు మొదలై నెలరోజులు కావచ్చినప్పటికీ కని విని ఎరగని రీతిలో ఎవరు ఊహించని రీతిగా అడవిలో పడిన వర్షానికి భారీ వరద నీరు వరదరాజ స్వామి ప్రాజెక్టు పోటెత్తిన వర్షపు నీరు సోమవారం నిండుకుండలా రైతన్నలకు దర్శనమిచ్చింది. గ్రామీణ ప్రాంతాల రైతులు ఈ ప్రాజెక్టు నిర్మించిన తరువాత చరిత్రలో మొట్టమొదటిసారిగా వరద నీరు రావడం అదే మొదటిసారి అని రైతన్నలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న సురక్షపై ప్రత్యేక దృష్టి సారించండి

: అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

కర్నూలు, జూలై 03, ప్రభాతవార్త :

జగనన్న సురక్షకు సంబంధించి టోకెన్ రైజ్, సర్వీస్ రిక్వెస్ట్ మధ్య వ్యత్యాసం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి వివిధ ప్రబుత్వ అంశాలపై జిల్లా స్థాయి అధికారులు మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్షకు సంబంధించి టోకెన్ రైజ్, సర్వీస్ రిక్వెస్ట్ మధ్య వ్యత్యాసం ఉండకుండా చూడాలని చెప్పినప్పటికీ కూడా కోసిగి, మంత్రాలయం మండలాల్లో వ్యత్యాసం ఉందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వ్యత్యాసం ఉండకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 81 శాతం సర్వీస్ రిక్వెస్ట్ లు జనరేట్ చేశారని, అయితే అందులో ఎన్ని సర్వీసులు డెలివరీ చేశారన్న వివరాలను కూడా ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల స్పెషల్ అధికారులు జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించే చోట తనిఖీలు నిర్వహించి, క్యాంపుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందజేసేలా చూడాలన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి 51 కేసులు రీ ఓపెన్ అయ్యాయని అందులో ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీ రాజ్ శాఖలకి సంబంధించి రీ ఓపెన్ అయ్యాయని వాటిని నాణ్యతతో కూడిన ఎండార్స్మెంట్లు అప్లోడ్ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కు సంబంధించి ఈ వారంలో గూడూరు, పెద్దకడుబూరు మండలంలోని హెచ్. మురవాణి గ్రామం, ఎమ్మిగనూరు అర్బన్ మండలాలలో స్టేజ్ కన్వర్షన్ పనులలో పురోగతి సాధించలేదని, వచ్చే సమావేశం నాటికి కచ్చితంగా పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ లో కూడా వెనుకబడి ఉన్నారని, పురోగతి సాధించాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి అక్టోబరు నుంచి సచివాలయాల వారీగా క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్ పోటీలను రాష్ట్ర ప్రబుత్వం నిర్వహించనున్నారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి 17 సంవత్సరాల పైబడి ఉండాలన్నారు. ఈ క్రీడలను సచివాలయాల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు గాను క్రీడామైదానాలు గుర్తించే విధంగా విద్యాశాఖ, సంబంధిత శాఖ అధికారులు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ కౌలు రైతులకు అవసరమైన సిసిఆర్సి కార్డ్స్ అర్హులైన రైతులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని మండలాల వారిగా లక్ష్యాలు ఇచ్చినప్పటికీ కూడా తుగ్గలి, కల్లూరు, కృష్ణగిరి, గోనెగండ్ల, వెల్దుర్తి, అస్పరి మండలాల్లో ఇచ్చిన లక్ష్యాల కంటే తక్కువ శాతం గుర్తించారని రెండు రోజుల్లో ఇచ్చిన శాతం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీస్ కు సంబంధించి అవసరమైన భూములను గుర్తించి ప్రతిపాదనలు పంపడంతో పాటు పంచాయతీ రాజ్ ఇంజనీర్లు కూడా సదరు భూమిని పరిశీలించి డిజిటల్ లైబ్రరీస్ నిర్మాణానికి అనువైనదొ కాదో పరిశీలించాలన్నారు.సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కర్మయోగి ధర్మవ్యాధుడు గురుపౌర్ణమి వేడుకలు



ఆదోని,జూలై 3,ప్రభాతవార్త

ఆదోని డివిజన్ బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా అరెకటిక సమాజం తరుపున శ్రీ కర్మయోగి ధర్మవ్యాధుడుకి పూజలు నిర్వహించి గురుపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బిసి నాయకులు శ్రీధర్మవ్యాధుడు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు మాట్లాడుతూ ధర్మవ్యాధుడు స్వధర్మాన్ని ఆచరిస్తూనే తల్లిదండ్రులకు,అతిథులకు సేవ చేస్తూనే వేద విహిత ఖర్మలతో తపోశక్తులు తపోశక్తి సాధించిన కౌశికుడనే బ్రాహ్మణుడికి తత్వోపదేశము చేసిన ధర్మాత్ముడుగా పేరుగాంచాడన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు శివాజీ, సుధీర్,రామకృష్ణ,చిన్న ఈరప్ప,నాగార్జున, వెంకటేష్, అరెకటిక సంఘం నాయకులు తదితరులున్నారు.

వినతులకు.. సత్వర పరిష్కారం చూపాలి

స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకూడదు - కలెక్టర్

గురు భక్తితో సాయి నామాన్ని స్మరించాలి..

– ఘనంగా గురు పౌర్ణమి సంకీర్తనలు..

కోసిగి, జూలై 3, ప్రభాతవార్త

గురు భక్తితో శ్రీ సాయిబాబా నామాన్ని స్మరించి గురు భక్తిని చాటుకోవాలని సాయి రుత్విక్ గట్టురమేష్ కోరారు.. గురుపౌర్ణమి సందర్భంగా కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన శ్రీ సద్గురు సాయిబాబా దేవాలయం నందు సోమవారం మహా వైభవంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయి నామ సంకీర్తనలు సాయి పురోహితులు, సాయిసేవక్‌లు చేపట్టారు. ఈ సందర్భంగా సాయి రుత్విక్ గట్టు రమేష్ ప్రసంగిస్తు ప్రతి ఒక్కరు గురు భక్తితో సద్గురు శ్రీ సాయిబాబా నామాన్ని స్మరించాలన్నారు. మనసు ప్రశాంతత కోసం, పవిత్రతను సంతరించుకునేందుకు నిత్యం సాయి నామమే ధ్యానించాలన్నారు. అనంతరం సుప్రభాత సేవ, కాకడ హారతి, అమృతాభిషేకం, శేజ్ హారతి, మంగళ స్నానం, అలంకరణ, అర్చన, మద్యాహ్నం శ్రీ షిర్డి సాయి సామూహిక సత్యవ్రతం చేపట్టారు. అనంతరం కోసిగి పుర వీదుల్లో సాయిబాబాను మంగళ వాయిద్యాలతో, గాన, భజనాలతో ఊరే గింపు చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవక్‌లు తదితరులు పాల్గొన్నారు.

వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

కర్నూలు, జూలై 03, ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం,స్పందన వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన, జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించకూడదన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అందే వినతులను వెంటనే పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి హెచ్ఓడి ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టం చేశారు..ఎక్కడా పెండింగ్ ఉండకూడదని, అర్జీదారులు సంతృప్తి చెందేలా వాటిని పరిష్కరించాలని సూచించారు. అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాల పరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం ప్రబుత్వ కార్యాలయాలు, ప్రబుత్వ అనుబంధ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్, ప్రజా రవాణా వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు పైబడిన వాహనాల వివరాలను నిర్ణీత ప్రొఫార్మా లో పూర్తి చేసి, రవాణా శాఖ కార్యాలయానికి పంపాలని, సదరు వివరాలను కేంద్ర ప్రబుత్వానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బీటీనాయుడి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తరలివెళ్లిన నాయకులు

ఆదోనిలీగల్, జూలై03, ప్రభాతవార్త ; ఆదోని నియోజకవర్గం నుంచి మీనాఓఇనాయుడు ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ బీటీనాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటీ నాయుడికి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన హయాంలో జిల్లాలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్ననరు. అనంతరం బీటీ నాయుడిని కలిసి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అచ్యుతానందస్వామిచిత్రపటం ఊరేగింపు

ఆదోనిటౌన్, జూలై03, ప్రభాతవార్త ; మండలంలోని సాదాపురం గ్రామంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా అచ్యుతానందస్వామి చిత్రపటాన్ని గ్రామపురవీధులగుండా ఊరేగించారు. ఆశ్రమంలో హోమాలు, విశేష పూజలు నిర్వహించారు. ఊరేగింపులో చిన్నారులు కలశాలు పట్టుకుని ముందుకు వెళ్లగా, భక్తులు వివిధ వేషధారనలతో ఆలరించారు. అచ్యుతానందస్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు వెకుఱ్ఱులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

23న జిల్లా బాడీ బిల్డర్ చాంపియన్‌షిప్ పోటీలు

ఆదోనిటౌన్, జూలై03, ప్రభాతవార్త ; ఈనెల 23వ తేదీన ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణలోని ఆడిటోరియంలో మిస్టర్ కర్నూలు బెంచ్ ప్రెస్ కాంపిటీషన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం స్థానిక భీమాస్ ఫంక్షన్ హాలులో శ్రీ హనుమాన్ వ్యాయామశాల జాపల్లి బాడీలైన్ జిమ్ సభయలు కునిగిరి నీలకంఠ, చైర్మన్, సెక్రటరీ హనుమంతు, జాయింట్ సెక్రటరీ సాకారే శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ మంజునాథ్‌లు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచే గాకుండా ఉమ్మడి జిల్లా అయిన నంద్యాల జిల్లా నుంచి కూడా ఎక్కువ సంఖ్యలో యువకులు పాల్గొంటారన్నారు. గత 37 సంవత్సరాలుగా శ్రీ హనుమాన్ వ్యాయామశాల జాపాల్లి బాడీలైన్‌లో అనేక మంది యువకులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగిందన్నారు. ఆదోనిలోని అనేక జిమ్‌ల నుంచి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కామలే గోవింద్, జాయింట్ సెక్రటరీ రవీంద్ర, ఆర్గనైజర్ బి.లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

ఉయ్యలవాడ, జూలై 3, ప్రభాతవార్త: ఉయ్యలవాడ మండలంలోని కుందూనది ఒడ్డున వెలసిన వేణుగోపాల్‌స్వామి ఆశ్రమంలో అవధూత సుబ్బారెడ్డి స్వామి భక్త బృందం సోమవారం నాడు ఘనంగా ఆయన గురుపూజోత్సవం జరిపించారు. అనంతరం గీతాపారాయణం పఠించి గీతాసారాంశం గురించి భక్తులకు వివరించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజలు అత్యధికంగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని కాయకర్పూరాలు సమర్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో వచ్చిన భక్తాదులకు ఆశ్రమం వారు భోజనాలు ఏర్పాటు చేశారు.

వైకాపా పార్టీకి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారు..!

– వాల్మీకి బోయ సాధికారిత కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు భాస్కర్ నాయుడు

ఆలూరు,జూలై 3,ప్రభాతవార్త : రానున్న 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే వైకాపా పార్టీకి బుద్ధి చెబుతారని వాల్మీకి బోయ సాధికారిత కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు భాస్కర్ నాయుడు,జిల్లా నాయకులు నాగరాజు,కొమ్ము రామాంజిలు అన్నారు. సోమవారం ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడిగా బిటి నాయుడు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆలూరు బిసి నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబునాయుడు వాల్మీకులకు పెద్దపీఠ వేశారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అన్ని స్థానాల్లో విజయం సాధించి తెదేపా జెండాను ఎగురవేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు అవుతారని ఆయన జోస్యం చెప్పారు. అలాగే మాజీ కేంద్రమంత్రి తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి,తెదేపా ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాముడు,తెలుగు యువత నాయకులు రాజ్‌కుమార్,కమ్మరచేడు కుమార్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరిమాతకు పౌర్ణమి సేవలు

బనగానపల్లె,జూలై3,ప్రభాతవార్త:

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో పౌర్ణమి సేవలు అమ్మవారికి శాస్రోక్తంగా నిర్వహించారు. సోమవారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ఉదయం కుంకుమార్చనలు, అభిషేకాలు,ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంకాలం అమ్మవారికి పల్లకీసేవ భక్తులతో కలిసి నిర్వహించారు.అనంతరం సహస్ర దీపాలంకరణ సేవ,ఊయల సేవ ప్రత్యేక మండపంలో అర్చకులు నిర్వహించారు.ఆలయ ఈవో ఏఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో అమ్మవారికి పౌర్ణమి సేవలు అర్చకులు,ఆలయ సిబ్బంది భక్తులతో కలిసి నిర్వహించారు.

శాకాంబరీ అలంకారణలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

బేతంచెర్ల,జూలై3,ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు ఆషాఢ పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శాకాంబరీ అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు.వివిధ రకాలకు చెందిన 100కేజీల కూరగాయలు,ఆకుకూరలతో వేదపండితులు,అర్చకులు అమ్మవారిని దేదివ్యమానంగా అలంకరించారు.అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరించిపోయారు.ఆలయ ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన షిరిడి సాయిబాబా ఆలయం

బేతంచెర్ల,జూలై3,ప్రభాతవార్త: పట్టణం నుండి కర్నూలు వెళ్లు రహదారిలో కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే బాబాకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులు బాబాను దర్శించుకున్నారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

చాగలమర్రి,జూలై3,ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.గురుపౌర్ణమిని పురస్కరించుకుని చాగలమర్రి పట్టణంలోని శ్రీ షిరిడి సాయినాథ ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయినాథుడిని ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.వేదపండితులు కైవ నరసింహ శాస్త్రి ఆధ్వర్యంలో మహిళలచేత సాయినాథ వ్రతం చేయించారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలి

హోళగుంద,జూలై 3,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హోళగుందలో ఉన్నటువంటి ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్‌భాష,జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,టిఎస్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు నాగరాజులు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు దస్తగిరి,ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులున్నారు.

లాయర్లు విదులు బహిస్కరణ దర్నా

కోవెలకుంట్ల,జూలై 3,ప్రభాతవార్త : డోన్ కోర్టు నందు లాయరు బాస్కరనాయుడుపై దిడిక నిరసనగా కోవెలకుంట్ల బార్ అసోషియేషన్ అద్యక్షలుఖాశీంసాహెబ్ నేతృత్వంలో లాయర్లు విదులు బహిస్కరించారు.ఈసందర భ్ముగా వారు మాట్లాడుతూన్యాయవాదుల విదులకు అటకము కలిగించడమే కాకుండా దాడి చేయడము అమానుషమని చెప్పారు. ముఖ్యంగా బాస్కరనాయుడుపై దాడి చేసిన వారికి ఎవరు బెయిల్ ఇప్పించరాదని కోరారు. ఈకార్యక్రమంలో లామర్లు మల్లికార్జునరెడ్డి,విష్ణువర్దనరెడ్డి చంద్రుడు,రమేష్, శ్రీకాంత్, నాగశేషు ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టా అన్ని వర్గాలకు పంపిణీ చేయాలి

మద్దికెర,జూలై 3,ప్రభాతవార్త : ఎం అగ్రహారం గ్రామంలో ఇంటి పట్టా అన్ని వర్గాలకు పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు ఆనంద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎం అగ్రహారం గ్రామంలో సర్వేనంబర్ 261లో 1.80సెంట్ల స్థలం సచివాలయం పక్కన ఉందని ఆ స్థలంలో ఇంటి పట్టా అన్ని వర్గాలకు పంపిణీ చేయాలన్నారు. గ్రామాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నాయని అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ప్రభుత్వ పాలకులు ప్రణాళికలు రూపొందించాలని లేదా ప్రభుత్వ భవనాలకు ఆ స్థలాన్ని కేటాయించాలన్నారు. లేనిపక్షంలో అన్ని వర్గాలను కలుపుకుని పెద్దఎత్తున ఆదోళనలు చేస్తామని హెచ్చరించారు.

బిసిల సమస్యలపై రౌండు టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

పాములపాడురూరల్,జూలై3,ప్రభాతవార్త : బిసిల సమస్యలపై ఈనెల 9న విజయవాడలో జరగబోవు రౌండు టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బహుజనసమాజ్‌వాది పార్టీ నందికొట్కూరు నియోజకవర్గ నాయకుల లింగాల స్వాములు సోమవారం ఒప్రకటనలో కోరారు. మాట్లాడుతూ బీసీల జనాభా నిర్ధారించకుండా రిజర్వేషన్ల శాతాన్ని నిర్ధారించడం అశాస్త్రియం అన్నారు.బిసిల సంక్షేమం కోసం బహుజనపార్టీ స్థాపించబడిందని బహుజన పార్టీ బలోపేత ం కోసం ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిసిల సమస్యలపై జరుగబోవు రౌండుటేబుల్ సమావేశంలో మేధావులు పాలొ ంటున్నారని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జొన్నగిరి ఎస్‌సి కాలనీలో దొంగలు పడ్డారు

తుగ్గలి,జూన్ 3,ప్రభాతవార్త : మండలంలోని జొన్నగిరి ఎస్‌సి కాలనీలో రెండ్రోజుల క్రితం జి పులికొండ, ఉరావుల రంగస్వామి ఇళ్లలో దొంగలు పడ్డారని ఆ కాలనీవాసులు తెలిపారు. జి పులికొండ ఇంట్లో 2జతల కమ్మలు,2ఉంగరాలు,రూ.33వేలు నగదు,ఉరావుల రంగస్వామి ఇంట్లో 40తులాల వెండి,రూ.10వేలు నగదును దొంగలు దొంగలించినట్లు బాధితులు,కాలనీవాసులు తెలిపారు. జొన్నగిరిలో రాత్రి సమయంలో వరుస దొంగత నాలు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో ఎప్పుడు ఏ ఇంట్లో దొంగలు పడతారోనన్న భయంతో రాత్రి వేళలో నిద్రలేక బిక్కుబిక్కు మంటూ ఆందోళన చెందుతున్నారు. దొంగల నుండి కాలనీకి విముక్తి కలిగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నిరుపయోగంగా పశువులతొట్టి

ఆదోని రూరల్,జూన్ 3,ప్రభాతవార్త : పశువుల దాహం తీర్చేందుకు ప్రభుత్వం పశువుల తొట్టెలను ఏర్పాటు చేసి పశువులకు దాహాన్ని తీర్చుతున్నాయి. కానీ ఇక్కడ మాత్రం పశువుల తొట్టి నిరుపయోగంగా ఉంది. వివరాల్లోకి వెళితే నాగలాపురం గ్రామంలో పశువుల తొట్టి పశువులకు దాహం తీర్చకుండ నిరుపయోగంగా ఉందని గ్రామ రైతుహోతూరు హరికృష్ణ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువులకు దాహం తీర్చేందుకు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా కమిటీ పనిచేయాలి

నందికొట్కూరు,జూలై 3,ప్రభాతవార్త: నూతన కమిటీ ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా పనిచేయాలని ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర నాయకులు క్రిష్టన్నమాదిగ తెలిపారు. సోమవారం స్తానిక జైకిసాన్ పార్కులో జరిగిన సమావేశంలో నియోజకవర్గస్తాయి నూతన కమిటీ ఏర్పాటు చేశారు. రాయలసీమ జిల్లాల ప్రధాఆన కార్యదర్శిగా పగడం రాఘవయ్యను, నంద్యాల జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా సోమన్న, నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ నగేష్, ప్రధాన కార్యదర్శిగా పగడం శేఖర్, నందికొట్కూరు మండలం అధ్యక్షులుగ పుటికెల ఎల్లారాజు, పాములపాడు మండలం అధ్యక్షులుగా కె.రాజు, జూపాడుబంగ్లా మండల అధ్యక్షులుగా ఎం.నాగరాజు, మిడుతూరు మండల అధ్యక్షులుగా చిన్నస్వాములు ఏక గ్రీవంగా ఎన్నిక అయినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం శ్రీనువాసులు, ఏసివి సుబ్బయ్యడా.బాలస్వామి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండ వెంచర్లు వేస్తే కఠిన చర్యలు

నందికొట్కూరు,జూలై 3,ప్రభాతవార్త: పురపాలక సంఘము పరిధిలో కుడా వారి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని కుడా వైస్ చైర్మన్ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి మరియు ప్లానింగ్ ఆఫీసర్ విజయబాస్కర్ తెలిపారు. సోమవారం నందికొట్కూరు పురపాలక సంఘం పరిధిలో గల అనధికార లేఔట్లను పరిశీలించారు. సర్వేనెం. 204/బి1 నందు 2 ఎకరాలు, సర్వే నెం.170/సి,182 నందు మూడు ఎకరాలు, సర్వే నెం.718లో ఆరు ఎకరాలు, సర్వే నెం.792లో 4 ఎకరాలు, సర్వే నెం.713,749,750లో 6ఎకరాలను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు పట్టణ పరిధిలో కుడా అనుమతి లేకుండా వెంచర్లు వేయరాదని, లేని పక్షంలో అనధికార లేఔట్లపై ఉడా చట్టం మరియు ఏ.పి.ఎం. యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని లేఔట్ల యాజమాన్యాలకు తెలిపారు. టి.పి.ఓ.బాలమద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటిలో జగనన్న సురక్ష కార్యక్రమం అట్టహాసం

నంద్యాల, జూలై 3, ప్రభాతవార్తః నంద్యాల మున్సిపాలిటి పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం కౌన్సిలర్లతో పాటు అసిసెంటు కమిషనరు వెంకటదాసు వార్డుల వెంట తిరిగి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు కుల అదాయ ధృవీకరణ పత్రాలను ప్రజల కోసం సేకరించారు. పట్టణంలోని 6, 10 వార్డుల్లో కౌన్సిలర్లతో పాటు ఇంటింటికి తిరిగి సమస్యలను పరిష్కరించారు. ఈసందర్భంగా 10వ వార్డు సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీచేశారు.

తనిఖీలో సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చి వాటి పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండి వారు ఇచ్చే ధరఖాస్తులను స్వీకరించి న్యాయం చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి హాజరయి ప్రజలను వచ్చే ధరఖాస్తులను స్వీకరించారు.

ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

ఆలూరు,జూలై 3,ప్రభాతవార్త

విద్యార్థులకు సక్రమంగా క్లాసులు జరపని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ తాలుక ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్(టిఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం సా ్థనిక టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ తాలుక కార్యదర్శి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ కళాశాలకు సమయపాలన పాటించకపోవడంతో సమయానికి కళాశాలలో సక్రమంగా క్లాసులు జరగడం లేదన్నారు. విద్యార్థులకు విద్యాభోదన చెప్పకుండ వారిని గాలికి వదిలేయడం సరైంది కాదన్నారు. గత ఏడాది కామర్స్ లెక్చరర్ అయినటువంటి వీరేష్ విద్యార్థులకు వారం రోజులు మాత్రమే పాఠాలు చెప్పడం జరిగిందని ఇదేమిటి సర్ మాకు పాఠాలు చెప్పండి అని పిల్లలు అడిగితే ఇక్కడ నేను చెప్పిందే మీరు చేయాలి నా మాటే వేదం అన్నారని ప్రిపరేషన్ హాలిడేస్‌లో సంవత్సరం మొత్తం జరపాల్సిన పాఠాలు 10రోజుల్లో ప్రైవేటు ఉపాధ్యాయుడిని పెట్టి సమాప్తం చేశారన్నారు. దీంతో చాలామంది విద్యార్థులు కామర్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడం జరిగిందన్నారు. ఇప్పటికే రెండో సంవత్సరం మొదలైనప్పటికీ ఇంతవరకు పాఠాలు చెప్పడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారన్నారు. ఇలానే జరిగితే మేము మళ్లీ ఫెయిల్ అవుతామని విద్యార్థులు చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా పై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వివేక్‌యాదవ్,వినయ్,హాయజ్,రషీద్ తదితరులున్నారు.

కంప్యూటర్ యుగంలో ప్రతిఒక్కరు ధ్యానం అలవాటు చేసుకోవాలి

– శాఖహార దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,జూలై3,ప్రభాతవార్త: బనగానపల్లె పిరమిడ్ ధ్యానకేం ద్రం వారి ఆధ్వర్యంలో శాఖహార దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పోలీస్‌స్టేషన్,జీఎం టాకీస్,ఆస్థానం రోడ్డు,పాతబస్టాండ్ మీదుగా మంగళవారంపేటలోని పిరమిడ్ ధ్యానకేంద్రం వరకు శాఖహారులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ర్యాలీలో పాల్గొని శాకహారులకు తన సంపూర్ణ మద్దతును తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి అక్కడ శాఖహారులను ఉద్దేశించి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ శాఖహారంతోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యం మరియు ఆనందంగా కలుగుతుందని ఆయన తెలిపారు.ఈ కంప్యూటర్ యుగంలో మనిషి తప్పనిసరిగా ధ్యానంను అలవాటు చేసుకోవాలని వాటి వల్ల మనిషి ఒత్తిడికి లోనుకాకుండా ఆనందంగా ఉండగలరని ఆయన తెలిపారు.మనిషి ఆరోగ్యంగా,ఆనందంగా,విజ్ఞానంగా జీవనాన్ని కొసాగించాలంటే శాఖహారంతోపాటు ధ్యానం,యోగా పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ధ్యానం చేయడం వల్ల ఏనుగుల బలం లభించగలదని అయితే దాన్ని నిబద్ధతో,నిష్ఠతో చేయాలని ఆయన తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం 159రకాల ప్రాణాంతక రోగాలకు కేవలం మాంహారమే కారణమని స్పష్టం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.శాఖహారం వల్ల శరీర ఆరోగ్యానికి,మానసిక సమతుల్యత,బుద్ధి వికాసానికి ఎంతో తోడ్పాటునందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.మనుషులు, విద్యార్థులు,పిరమిడ్‌లను ఇంట్లోను ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు.తాను కూడా ఫిబ్రవరి నెల నుంచి శాఖహారంగా మారనని తమ ఇంట్లో కూడా త్వరలోనే పిరమిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్య క్షులు గాధంశెట్టి వేణుగోపాల్,డాక్టర్ గాధంశెట్ట్ట రామనాథ్,డాక్టర్ రవికుమార్, సూరా కిషోర్,టీచర్ ప్రభాకర్‌రెడ్డి,మారుతిషోరూమ్ యజమాని గుండా రవికుమార్,గుండా సుప్రజలతోపాటు పెద్ద సంఖ్యలో పిరమిడ్ ధ్యానకేంద్రం సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బస్సుయాత్ర విజయవంతం చేద్దాం

మద్దికెర,జూలై 3,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర మంగళవారం ఉదయం 9గంటలకు మండల కేంద్రమైన మద్దికెరకు చేరుకుంటుందని మాజీ జడ్‌పిటిసి రాజన్న యాదవ్,కమ్మ చంద్రన్న,రంగయ్య,తాలుక తెలుగు యువత అధ్యక్షుడు చంద్రశేఖరగౌడ్‌లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్సు యాత్రను దిగ్విజయంగా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు,నందమూరి అభిమానులు ప్రతిఒక్కరు పాల్గొని టిడిపి కంచుకోట బలం నిరూపించాలని వారు కోరారు.

హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు ఇవ్వాలి

దేవనకొండ,జూలై 3,ప్రభాతవార్త : హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు ఇచ్చేదాకా సిపిఐ పోరాటం కొనసాగుతుందని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుల

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆలూరు,జూలై 3,ప్రభాతవార్త : నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పోతురాజు,అధ్యక్షుడు లక్ష్మీనారాయణలు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖాధికారి(ఎంఈఓ) కోమలాదేవికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో సాయిశ్రీ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులతో శ్రీ చైతన్య పేరుతో మభ్యపెట్టి వేలకు వేలు ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. పాఠశాలకు బస్సులు ఏర్పాటు చేయాల్సి ఉండగా బస్సులు కాకుండ వివిధ గ్రామాల నుండి విద్యార్థులను పరిమితికి మించి ఆటోలలో తీసుకురావడం జరుగుతుందన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తుందన్నారు. అంతేకాకుండ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సమయపాలనలు కాకుండ సాయిశ్రీ పాఠశాల వారికి నచ్చినట్లు 4.30గంటల వరకు పాఠశాలను నిర్వహిస్తుందన్నారు. అందులో నర్సరీ,ఎల్కేజీ,యుకేజీ తరగతులకి సంబంధించిన 3,4సం॥ల పిల్లలు ఉన్నారని ఆ సమయం వరకు పాఠశాల నిర్వహిస్తే పిల్లలు మానసికంగా క్షీణించి అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇలా సాయిశ్రీ పాఠశాల యాజమాన్యం నిబంధనలు పాటించకుండ అతిక్రమిస్తున్నారని మండిపడ్డారు. అలాగే ఎస్టి సెయింట్ జాన్స్ పాఠశాల యాజమాన్యం కూడా బస్సుల్లో పరిమితికి మించి గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం జరుగుతుందన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్, రవీంద్ర,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరిమూర్తి,ధనుంజయ,ఉమేష్ తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దేవనకొండ,జూలై 3,ప్రభాతవార్త : విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెర్నేకల్ గ్రామ సర్పంచ్ అరుణ్కుమార్,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబాలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా మద్యాహ్న భోజనం పరిశీలించి రుచికరంగా మద్యాహ్న భోజనం ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు తప్పనిసరిగా అందించాలన్నారు. తమ పాఠశాలకు వంట వండడానికి రూము లేదని ప్రధానోపాధ్యాయులు జ్యోతి సర్పంచ్ అరుణ్కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఏదో ఒక ఫండ్ ద్వారా వంట గది ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నామాల శ్రీను,పాఠశాల హెచ్ఎం జ్యోతి,సచివాలయ కన్వినర్లు,వాల్మీకి రాఘవేంద్ర,చాప ఈరన్న,వైసిపి కార్యకర్తలు రామనాయుడు,టీచర్ రోషన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

ఆదోని రూరల్,జూలై 3,ప్రభాతవార్త : మండల పరిధిలోని బైచిగేరి క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా సేవా ఆశ్రమంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు సాయి గురువు ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. ఉదయం 5గంటలకు సాయిసేవక్లు కాకడ హారతితో సాయిబాబాను మేల్కొలిపి పంచామృభిషేకం,పాలాభిషేకం చేసి అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మహామంగళారతినిచ్చారు. భక్తులు ఉదయం 5గంటల నుండే సాయిబాబాను దర్శించుకునేందుకు బారులు తీరారు. మద్యాహ్నం సాయిబాబా వారి పల్లకిని సాయిబాబా దేవాలయం నుండి బైచిగేరి వరకు ఊరేగింపు నిర్వహించి తిరిగి దేవాలయానికి చేరుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని చందాసాహెబ్ దర్గా వద్ద ఉన్న సాయిబాబా దేవాలయం,టిజిఎల్ కాలనీలో వెలసిన సాయిబాబా దేవాలయాల్లో గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

ధణాపురం రోడ్డు కోసం సిఎం జగన్కు 5వేల పోస్టు కార్డులతో వినతి

హోళగుంద,జూలై 3,ప్రభాతవార్త : ధణాపురం రోడ్డు బాగుచేయాలని జేపిసి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన హోళగుందలో స్థానిక బస్టాండ్లో సిఎం జగన్మోహన్రెడ్డికి 5వేల పోస్టు కార్డులతో విన్నవించినట్లు జేపిసి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జేపిసి కమిటీ సభ్యులు మాట్లాడుతూ హోళగుంద-ధణాపురం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకు మా ఉద్యమం ఆగదన్నారు. అలాగే విద్యార్థులు,గ్రామస్తులు పార్టీలకు అతీతంగా అందరు కలిసికట్టుగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా పోస్టుకార్డు ద్వారా జగనన్నకు విన్నవించినట్లు తెలిపారు. ఇంకెన్నాళ్లు ఈ నరకయాతన అని ప్రభుత్వానికి పట్టదా..మా రోధన,మా ఆవేదన అని అన్నారు అలాగే ఈ రోడ్డు నిర్మాణం ప్రారంభమయ్యే వరకు పోరాటం ఆగదన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి ఈ పోస్టు కార్డు ఉద్యమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి అర్జున్,శివప్పశెట్టి,షపీ,కన్నారావు ,హమీద్,పీరా,అబ్దుల్ రహిమాన్,చికెన్ మాభాషా,ఇస్మాయిల్ సాబ్, గవి సిద్దప్ప,మల్లయ్య,శేఖర్,ఇమ్రాన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు

మద్దికెర,జూలై 3,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలోని కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2000లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాలకు రూ.12వేలు విలువ గల బీరువాను ఉపాధ్యాయుడు శ్రీనివాసులుకు అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పాఠశాలకు బీరువాను అందచేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి మా విద్యార్థులందరు కట్టుబడి ఉన్నామని ఇప్పుడు కొంతమేర మాత్రమే పాఠశాల రుణం తీర్చుకున్నామన్నారు. భవిష్యత్తులో పాఠశాలకు మరిన్ని అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గుత్తి భీమ్రాజ్,బండారు రఘు,మల్లయ్య, సురేంద్ర,రంగస్వామి,నాగరాజు, హరిప్రసా ద్రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు మౌలిక వసతులు కల్పించాలి

కర్నూలు విద్య, జూలై 3, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా కొసిగి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు, నీటి సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి డా. రంగారెడ్డికి ఫా ప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ గోకారి, సెక్రెటరీ జనరల్ తిమ్మప్పలు మాట్లాడుతూ కోసిగి మండల కేంద్రంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులపై జరిగిన అత్యాచార ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి శిక్షపడేలా చేసి ఆ ఉపాధ్యాయురాలిని వెంటనే మరో పాఠశాలకు బదిలీచేయాలని డిఇఒను కోరినట్లు వారు తెలిపారు. అలాగే కోసిగి మండలంలో వసతుల లేమితో మహిళా ఉపాధ్యాయురాళ్లు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిస్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మండలంలో ఉపాధ్యాయురాళ్ళకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అత్యాచార ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు యల్లప్ప, జయరాజు, ఏపిటిఎఫ్ నాయకులు ఇస్మాయిల్, మరియానందం, ఎస్టీయు నాయకులు ప్రసాద్, గోవిందు, అప్టా నాయకులు నాయక్, మధుసూదన్రెడ్డి, బిటిఏ నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

అవుకు,జూలై3,ప్రభాతవార్త: అవుకు పట్టణంలోని ఎస్సార్బీసీ డివిజన్-3 పరిధిలోని సబ్డివిజన్-3లో పనిచేస్తున్న ఇద్దరు లస్కర్లు సోమవారం పదవీ విరమణ పొం దారు.ఈ సందర్భంగా లస్కర్లయినా కె.వి. రామచంద్రారెడ్డి,ఈ.వెంకటకృష్ణుడు సేవలు అభినందనీయమని ఈఈ వెంకటసురేష్ బాబు తెలిపారు.పదవీ విరమణ పొందిన లస్కర్లకు వీడ్కోలు సభ నిర్వహించి సన్మానించారు. ఈసీ రాంబాబు,ఏటీవో హరిప్రసాద్,సీనియర్ అసిస్టెంట్లు నాగేష్,వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్లు పరుశురామ్,రమేష్,లస్కర్లు నీలకంఠం,మరియమ్మ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టాలు,సమస్యల ద్వారానే మనిషి ఎదుగుదల

బేతంచెర్ల,జూలై3,ప్రభాతవార్త: మనిషి జీవితంలో కష్టాలను,సమస్యలను ఎదుర్కొవడం ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సదానందగిరి స్వామి అన్నారు.గురుపౌర్ణమి సందర్భంగా వీరబ్రహ్మే ంద్రస్వామి ధ్యానపిరమిడ్ కేంద్రం నందు నిర్వాహకుడు భువనేశ్వర్రాజు ఆధ్వర్యంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్వామిజీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని శారీరక రుగ్మతలకు చక్కటి పరిష్కారం ధ్యానమేనన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు.మాంసాహారానికి స్వస్తి చెప్పి శాకాహారులుగా మారి గురువుల మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ధ్యానప్రియులు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

స్పందన వినతులకు సత్వరమే పరిష్కారం

కర్నూలు మున్సిపల్, జూలై 3, ప్రభాతవార్త: స్పందన సమస్యలకు, వినతులకు సత్వరమే పరిష్కారాలు చేస్తామని కర్నూలు నగర పాలక కమిషనరు ఏ భార్గవ్తేజ అన్నారు. స్పందనలో వచ్చే ప్రతి ఆర్జీని పరిశీలించి తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని ఆయన హామి ఇచ్చారు. స్పందనలో కొన్ని వినతులు శ్రీరామనగర్ కాలనీకి చెందిన పవన్ కుమార్ తమ కాలనీ యందు సరైన రోడ్డు, డ్రైనేజి వ్యవస్థ లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాల్సిందిగా కోరారు. నాగేంద్రనగర్కు చెందిన ఆశోక్రెడ్డి, ఇతరులు తమ వీధి యందు కొంతభాగంలో మురుగునీరు కాల్వ లేనికారణంగా వర్షపునీరు, మరియు మురుగునీరు రోడ్డుపై నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు కలుగుచున్నాయని మురుగునీటి కాల్వ నిర్మాణం చేపట్టి సమస్య నుంచి విముక్తి కలిగించాలని కమిషనరును అభ్యర్థించారు.విజయలక్ష్మీనగర్కు చెందిన రత్నమ్మ గతంలో తనకు టిడ్కో ఇళ్లు కేటాయించారని ప్రభుత్వ నిర్ణిత రుసుము నందు కొంత మేర చెల్లించియున్నానని కానీ ప్రస్తుత ఆరోగ్యపరిస్థితి దృష్ట్యా మిగిలిన రుసుం చెల్లించలేనని కావునా తనకు కేటాయించిన ఇంటి పట్టా రద్దుచేసి తాను కట్టిన రుసుం తిరిగి ఇవ్వాల్సిందిగా కమిషనరును అభ్యర్థించారు. మారుతినగర్లఓని జూడిషియల్ కాలనీకి చెందిన చంద్రశేఖర్, ఇతరులు తమ కాలనీయందు సరైన రోడ్డు మరియు డ్రైనేజి వ్యవస్థ లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాలని కమిషనరుకు విన్నవించారు. స్పందనలో వచ్చిన ఆర్జీలన్నింటికి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని కమిషనరు భార్గవ్తేజ పేర్కొన్నారు. కార్య క్రమంలో డివ్యూటి కమిషనరు రమాదేవి, ఎస్ఈ వేణుగోపాల్, ఇంచార్జీ సిటి ప్లానర్ మోహన్కుమార్, మేనేజరు చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.

మైపర్ విద్యార్థులకు అభినందన

కర్నూలు విద్య, జూలై 3, ప్రభాతవార్త: కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల మైపర్ విద్యార్థులు అత్యధిక జిపిఏటి ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన సందర ్భంగా కళాశాల డైరెక్టరు ఆదిమూలపు సతీష్ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు కే రాకేష్, ఎం ఇమ్రాన్, సి మాన్య కిశోర్, బి శ్రావణి, పి సుధీర్, భవాని, వి దినేష్కుమార్లను అభినందించారు. కార్యక్రమంలో ఆదిమూల సతీష్, మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచే వీరికి ప్రత్యేకమైన జీ ప్యాడ్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని దాని కోసం ప్రతే ్యకంగా అధ్యాపకులను కేటాయించి వారిపై శ్రద్ధ తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్, ప్రిన్సిపాల్ డా.రవికుమార్రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కే సురేష్ అకాడమిక్ డీన్ రాజ్కుమార్, రఘువీర్, నవీన్,డా.షాహెన్షా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్బుక్కును మంజూరు చేయండి

తుగ్గలి,జూలై 3,ప్రభాతవార్త : మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ రెవెన్యూ సర్వేనంబర్ 287/1ఎలో 47సెంట్ల ప్రభుత్వ భూమిని సుమారు 50సం॥లుగా సాగు చేస్తూ అనుబంవంలో ఉన్నామని దీంతో అనుభవంలో ఉన్న భూమిని సర్వే చేసి తమకు ఆన్లైన్లో తమ పేరును నమోదు చేసి పట్టాదారు పాస్బుక్కును మంజూరు చేయాలని బొందిమడుగుల హరిజన ఉలసాల సుంకమ్మ తహశీల్దార్ను కోరారు. సోమవారం మండల కేంద్రమై తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు సిపిఐ మండల అధ్యక్షుడు సుల్తాన్,సిపిఎం మండల అధ్యక్షులు శ్రీరాములుతో పాటు బొందిమడుగుల గ్రామ రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి తలుపులు వేసి పెద్దఎత్తున ధర్నాను నిర్వహించారు. దీంతో తహశీల్దార్ కార్యాలయం వద్ద కాసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అనంతరం వారు మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామ రెవెన్యూలో స.నం 287/1ఎలో హరిజన ఉలసాల సుంకులమ్మ గత 50సం॥లుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఆర్థిక ఇబ్బందుల వలన ఆమెకు తెలియక ప్రభుత్వ అధికారులకు తెలుపకపోవడంతో ఆమె సాగు చేసుకుంటున్న భూమిని వేరే వారికి ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వ భూమి అయినందున ఆమె సాగు చేసుకుంటున్నా భూమి సర్వే చేసి ఆన్లైన్ నమోదు చేసి పట్టా పాస్బుక్కును మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ఉపాధ్యక్షుడు బొందిమడుగుల నాగరాజు,గ్రామరైతులు పాల్గొన్నారు.

షాది తోఫాలో దూదేకుల ముస్లింలకు న్యాయం చేయాలి

నంద్యాల హోస్పటల్, జూలై 3, ప్రభాతవార్త: స్వాత ంత్ర్యం వచ్చినప్పటి నుంచి దూదేకుల ముస్లింలకు షాది తోఫా, దుల్హన్ పథకం లాంటి మైనార్టీ పథకాలలో ముస్లింలకు సమానంగా లబ్ధిచేకూరేదని ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన షాది తోఫాలో ముస్లింలకు లక్షరూపాయలు, దూదేకుల వారికి రూ.50 వేలు మాత్రమే ఇస్తున్నారని నిరుపేదలైన దూదేకులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని న్యాయం చేయాలని కోరుతూ నంద్యాల దూదేకుల సంఘం అధ్యక్షుడు వాసవీ దస్తగిరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు, మైనార్టీ జిల్లా అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని నంద్యాల పట్టణ దూదేకుల సంఘం ప్రధాన కార్యదర్శి అదాం సాహేబ్ తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి సోమశేఖర్, సంఘం నాయకులు ఉశేన్బాష, సీడ్స్ బాబు, నాగరాజు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

హోటళ్ల యజమానులపై చర్యలు తీసుకోవాలి

ఆదోనిటౌన్, జూలై03, ప్రభాతవార్త ; నాసిరకం వంటకాలతో ఆదోని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హోటళ్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మోపిరి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో హోటళ్ల యజమాన్యంపై సబ్ కలెక్టర్ అభిషేక్కుమార్కు ఎఫర్యాదు చేశారు. ఈ సందర్భంగా మోపిరి సూర్య మాట్లాడుతూ ఆదోనిలో ఉన్నటువంటి హోటళ్ల యజమానులు వారు క్వాలిటీ విషయంలో, నాణ్యత విషయంలో చాలా బాధాకరంగా వ్యవహరిస్తున్నారన్నారు. క్వాలిటీ లేని వస్తువులతో వండుతున్న ఇలాంటి హోటళ్లలో వెళ్లి ఫుడ్ తినడం వల్ల ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. నాసిరకం పదార్థాలతో భోజనం వండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఆదోనిలోని కొత్తకొత్త హోటళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఏ రోజు కూడా ఆదోనిలో ఉన్న హోటళ్లపై తనిఖీ చేయకుండా నాణ్యత చూడకుండా వారికి అనుమతి లేకుండానే ఎలా పెడుతున్నారని వాపోయారు. అసలు ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ఉన్నారా లేరా అని ప్రశ్నించారు. స్పందించిన సబ్కలెక్టర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

కోవెలకుంట్ల, జూలై 3,ప్రభాతవార ్త : గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకుని అన్ని షర్డి సాయిబాబా అలయాలకు భక్తులు క్యూకట్టారు. ముఖ్యంగా తెల్లవారుజా మునుండి మహిళలు బాబా అలయాల వద్ద పెద్ద సంఖ్యలో కనిపించారు. కోవెలకుంట్ల పట్టణశివారుల్లో ఉన్న సాయిబాబా అలయం వద్ద అధిక సంఖ్యలో పాల్గొన్ని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.ఈసందర్భముగా మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి నేతృత్వంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

ఆదోనిలీగల్, జూలై03, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులు బాబాకు పాలాభిషేకం చేశారు. మధ్యాహ్నం హారతి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సంధ్య హారతి చేపట్టి, అనంతరం భక్తులచే బాబా పాద దర్శనం చేయించారు. రాత్రి శేజ్ హారతితో గురుపౌర్ణమి ఉత్సవాలు పూర్తి అయ్యాయి. భక్తుల రాకతో బాబా మందిరాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డీవీవీ ప్రసాద్, సెక్రటరీ టీజీ రాంప్రసాద్, వీరస్వామి, షిర్డీ సాయిబాబా సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

"ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు .."

కొలిమిగుండ్ల, జులై 3, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఎపి గనులు భూగర్భశాఖ రాష్ట్ర రిటైర్డ్ డైరెక్టర్, ఆలయ ఛైర్మెన్ డా.విడి రాజగోపాల్, డి.రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో వివిధ గ్రామాలకు చెందిన భజన బృందాలు ప్రత్యేక భజనలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, గాన కచేరి, ఉచిత నాటక ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ మీర్జాపురం నారాయణరెడ్డి, సత్యాలరెడ్డి, గుర్విరెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఎర్రగుడి గ్రామంలో: మండలంలోని ఎర్రగుడి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. వై.వెంకటేశ్వరరెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ కంబగిరిస్వామి తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాయి పల్లకీసేవ భక్తులను విశేషంగా అలరించింది.

బిటి నాయుడును సన్మానించిన తెదేపా సీనియర్ నాయకులు

ఆదోని రూరల్,జూన్ 3,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడుని ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,మార్కెట్యార్డు మాజీ చైర్మన్ మదిరె భాస్కర్రెడ్డి,తెదేపా ఉపాధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప,పట్టణ జామియా మసీదు అధ్యక్షుడు సౌదీరఫూఫ్లు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించా రు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో భాగంగా బిటి నాయుడను కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిసలీం,మండల మాజీ ఎంపిపి మురళీ,సోమశేఖర్రెడ్డి,సాదిక్వలి, నారాయణపురం మాజీ సర్పంచ్ కారుమంచప్ప, షేక్షావలి,రాముడు,మల్లేష్,శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన

హాలహర్వి,జూన్ 3,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మల్లికార్జున,ఎంపిడిఓ ఆంటోనిలు తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్పందనలో వచి ్చన అర్జీలను వెంటనే విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. స్పందనలో భూ సమస్యల పరిష్కారం కోసం 10,కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు 22,ఇంటి స్థలాల మంజూరు కోసం 5అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈఓపిఆర్డి మల్లికార్జున,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఆయా గ్రామాల విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ తీరు గర్హనీయం

నంద్యాల టౌన్ 2, జూలై 3, ప్రభాతవార్త: రుద్రవరం మండలం కోటకొండ గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటును అవమాన పరుస్తు ఉద్యో గ్రి ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా తహశీల్దార్ వ్యవహరించిన తీరు గర్హనీయమని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు ఖండించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసేందుకు సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ప్రజలతో ముడిపడిన ప్రతి కార్యక్రమంలో సర్వేలో పాల్గొని వందశాతం విజయవంతానికి ఉద్యోగులు కృషిచేస్తున్నారని అలాంటి ఉద్యోగులపై తహశీల్దార్ అవమానపరిచే విధంగా వ్యవహరించడం వ్యతిరేకిస్తున్నామన్నారు. కేవలం ఒక ఉద్యోగిని మాత్రమే బాధ్యున్ని చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. కొందరు అధికారులు సచివాలయ ఉద్యోగుల హోదాలను తెలుపుతూ అవమాన పరిచేవిధంగా మాట్లాడడం సరికాదని ప్రతి ఉన్నత ఉద్యో గ్రి ఒకప్పుడు చిరుద్యోగి అన్న విషయాన్ని మరువరాదన్నారు. ఈవిషయంపై రాష్ట్రస్థాయిలో జరిగే అసోసియేషన్ సభలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లెందుకు ప్రయత్నిస్తామని వారు పేర్కొన్నారు. ఇలాంటి అవమానకర సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని

శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ॥ తులాల బంగారుహారం

బేతంచెర్ల,జూలై3 ,ప్ర భా త వా ర్త : ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మిన రసింహ స్వామి దేవస్థానం నందు కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి గుంటూరు పట్టణానికి చెందిన వెంకటరాజు కుమారుడు ప్రదీప్ కుమార్ 11 తులాల బంగారుహారాన్ని సోమవారం సమర్పించినట్లు ఈ వో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలి పారు.స్వామిఅమ్మవార్లు తమ ఇంటి ఇలవేల్పు కావడంతో ఈ కానుకను సమర్పించుకున్నట్లు తెలిపారు.అనంతరం దాతచే స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలను,జ్ఞాపికలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.

గురుపౌర్ణమి సందర్భంగా కొలనుభారతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

కొత్తపల్లి,జూలై 3,ప్రభాత వార్త : నల్లమల్ల అటవీ ప్రాంతం లో వెలసిన కొల నుభారతిలో క్షేత్రంలో సో మవారం గురుపౌర్ణమి మ హోత్సవం మూలానక్షత్రం సందర్భంగా ఆలయ పురో హితులు జి.శ్రీనివాస శర్మ ,చక్రపాణి శర్మ,రాఘవేంద్ర శర్మ లు అమ్మవారికి పం చసూక్తములతో ఛారుఘెషిని నదీజలాలతో అభిషేకము, కుంకుమార్చనలు,పుష్పార్చన మంగళహారతులు వంటి ప్రత్యేకపూజలు నిర్వహించారు.భక్తులు దూరప్రాంత లనుంచి కోలనుభారతి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకుని కాయ,కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్తశివాల యలను దర్శించుకున్నారు. పురోహితుల ఆధ్వర్యంలో చిన్నారులకు వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసాలు చేయించారు.అనంతరం కొలనుభారతి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్యసత్రం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

5ఏళ్ళ చిన్నారిపై 60ఏళ్ళ వృద్ధుడు అత్యాచారయత్నం

జూపాడుబంగ్లా,జూలై 3, ప్రభాతవార్త: మండల పరి ధిలోని మండ్లెం గ్రామంలో ఓ 5ఏళ్ళ చిన్నారిపై (షేక్ తాసిన్) అదే గ్రామానికి చెందిన షేక్ ఘనిమ హాబూ బ్‌బాషా 60 ఏళ్ళ వ్యక్తి అ త్యాచారానికి పాల్పడిన సం ఘటన. సోమవారం ఆడు కుంటున్న చిన్నారికి షేక్ ఘని మహాబూబ్‌బాషా బిస్కెట్లు కొనిస్తానని చిన్నారికి ఆశ చూపి వారి ఇంటి ముందర గల మౌలాలిస్వామి పీర్ల సావిడిలోకి పాపను తీసుకొపోయి బలత్కారం చేయడానికి ప్రయత్నం చేయగా పాపలు కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చి పాపను రక్షించి అతనిని పట్టుకున్నారు. దీనిపై ఎస్సై వెంకటను బ్బయ్యను అదుపుగా విచారిస్తున్నామని తెలిపారు.

జేసి నిశాంతి బదలీ

నంద్యాల,జూలై 3,ప్రభాతవార్త ప్రతినిధి : నంద్యాల జిల్లా జాయిం ట్ కలెక్టరు నిశాంతిని బదలీ చేస్తున్న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె 2017 ఐఎయస్ బా ్యచికి చెందిన అదికారి కావడముతో నూతనంగా ఏర్పాటు చేయబడిన జిల్లా నంద్యాలకు ఈమెను జేసిగా నిమించారు. అయితే అమె సోమవారము బదలీ చేస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమెకు ఎక ్డ పోస్టు ఇవ్వలేదు. హెడ్ క్వార్టరులో రిపోర్టు చేసుకోవాలని అదేశాలు అంద్యాఇ. ప్రస్తుతము జేసి బాద్యతలను కూడా కలెక్టరు చూసుకుంటారు.

ముఖ్యమంత్రిని కలసిన నంద్యాల శాసన సభ్యులు రవి

నంద్యాల,జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి : నంద్యాల శాసన సభ్యు లు శిల్పారవిచంద్రకిశోరురెడ్డి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహ న్‌రెడ్డి సోమవారము ఉ దయం తాడేపల్లెలో కలి శారు. జిల్లా జరుగుతు న్న జగనన్న సురక్ష, అలాగే నంద్యాల రాజకీ యాలపై చర్చించినట్లు సమాచారము. అలాగే ఇటీవల సియం సమక్షంలో కాపు సామానిక వర్గానిక చెందిని మిద్దె శాంతిరాముడు అతని కుమారుడు పార్టిలో చేరిన విషయాలనై కూడా సియంతో చర్చించినట్లు తెలుస్తోంది.అలాగే నంద్యాల జరుగుతున్న మెడికల్ కాలేజి పనులు ఇతర అబివృద్ది కార్యక్రమాలు, భవిషత్తులో చేపట్టిన వలసిన వాటి గురించి సియంతో చర్ ్చించినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారము

ఈనెల 7వ తేదిన జిల్లా మీడియా అక్రిడేషన్ సమావేశం

నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్తః జిల్లా లో పాత్రికేయులకు అక్రిడియేషన్ మంజూరు విషయంలో రెండవ విడ త ఈనెల 7వ తేదిన కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా.మన జీర్ జిలాని సమూన్ అదేశాల మేరకు జిల్లా మీడియా అక్రిడేషన్ సమావేశం నిర్వహిస్తున ్నట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) జె మల్లిఖార్జునయ్య తెలిపారు. గతంలో మొదటి విడతగా జిల్లాలోని అర్హులైన పాత్రికేయులకు మొదటి విడత మంజూరు చేశారని, రెండవ విడత అక్రిడేషన్ సమావేశంలో జిఒనం.48 ప్రకారం అర్హత గల పాత్రికేయులకు అక్రిడేషన్ మంజూరు విషయమై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి కమిటీ సభ్యులతో పాటు ఆర్టిసి, రైల్వే, ఆరోగ్యశ్రీ తదితర శాఖల అధికారులు కూడ హాజరవుతారని డిపిఆర్ఓ తెలిపారు.

ఐలూరులో శిల్పాకు బ్రహ్మరథం - పోటెత్తిన జనం

నంద్యాల,జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి : నాయకుడు ప్రజల కోసం మంచి చేస్తే వారు ఎలా స్వాగతిస్తారో ఐలూరులో శిల్పాకు ప్రజల పట్టిన బ్రహ్మరథమును బట్టిచూస్తే ఇట్లే అర్థము అవుతుంది. ఒక నాయకుడుపై ప్రజలు నమ్మకము పెంచుకుంటే ఇలా ఉంటుంది మరీఎంఎల్ఎ శిల్పామీద ఉన్న నమ్మకానికి ఐలూరులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో అక్కడి ప్రజలు పట్టిన బ్రహ్మరథము పట్టారు. అడుగడుగునా నిరాజనము పలుకారు. వివరాలోకి వెల్లితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము 120 రోజున నంద్యాల మండలంలోని ఐలూరు గ్రామంలో ఎంఎల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి సోమవారము సాయం త్రము 4గంటలకు నిర్వహించారు. అయన అక్కడికి చేరుకోగనే అక్కడున్న మహిళలు, పురుషులు బారీగా తరలివచ్చి స్వాగతము పలికారు. అక్కడ రూ 18లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు డ్రైనేజిని అయన ప్రారంబించారు.ఈయ వెంట ఎమ్మెల్సీ ఇసాకుభాష, పిపినాగిరెడ్డి సచివాలయ కన్వినరు బసవేశ్వరరెడ్డి ఉన్నారు.అనంతము అయన గడప గడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో పాల్గొనగా అక్కడ ఏ ఇంటి తలుపు తట్టిన అయనను అపూర్వంగ స్వాగతించారు మీరు ఉండగ మాకు ఎలాంటి సమస్యలు రావని ఇప ్పటికి అన్ని ఇచ్చారు. ఎలాంటి కొదువ లేవని చెప్పడము కనిపించింది. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మన జనగన్న ప్రభుత్వంలో సంక్షేమం అబివృద్ది రెండు కళ్లని చెప్పారు. ఎవరికి ఏ కష్టము రాకుండా చూస్తామని చెప్పారు. మీరు ఏమి కావాలన్నా నా తలుపు తట్టితే చాలు మీకు దగ్గరుండి సమస్యలను పరిస్కస్తానని చెప్పారు. అలాగే గ్రామంలో నాడు నేడు కింద రూ 23లక్షలతో పనులు

జరుగుతున్నాయని చెప్పారు. గతంలో నియోజక వర్గంలో ఎలాంటి పనులు జరుగ లేదన్నారు. మన ప్రభుత్వం వచ్చిన పిదపఅబివృద్ది పుంతలు వేస్తున్నదని చెప్పారు.మీకు మంచి జరిగిందంటేనే మీకు రాబోవు ఎన్నికల్లో సహాయం చేయాలని కోరారు. మనందరము మళ్లి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సోషియల్ మీడియా కోఅర్డినేటరు మదుసూద నరెడ్డి,మార్కెట్ యాడు చైర్మన్ మహేశ్వరరెడ్డి,నంద్యాల యంపిపి శెట్టిప్రభాకరు, యంపిడిఓ సుగుణశ్రీ, వైస్ యంపిపి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో గడప గడపకు మన ప్రభుత్వం

కోడుమూరు,జులై 3,ప్రభాతవార్త ః నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో సోమవారం స్ా్థనిక ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని కోట వీధిలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి గత నాల్గేళ్ల వైకాపా పాలనలో సాధించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్‌లో క్రమం తప్పకుండా ఇచ్చిన మాట తప్పకుండా అర్హులైన ప్రతి పేదవాడికి బటన్ నొక్కి సహాయం అందిస్తున్నామని ప్రజలకు తెలియజేశారు. వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించామని, తమ ప్రభుత్వంలో అమలుపరుస్తున్న పథకాలన్నీ రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి జగనన్న పథకాలు అందించామని, వైకాపా ప్రభుత్వ పథకాలు అందని వారు లేరని నిరూపిస్తే దేనికైన సిద్దమన్నారు.

వాల్మీకి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు ః గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ కోడుమూరు పట్టణంలోని శ్రీ వాల్మీకి మహర్షి స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్,వ్యవసాయ అధికారి రవిప్రకాష్,తాహశీల్దార్ జయన్న, వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి,లాయర్ ప్రభాకర్,డాక్టర్ షాకీర్,అద్దుగుల ప్రతాపరెడ్డి,ఏకాంబరం,వెంకటేశ్వర్లు తదితరులు పాల్ ్గొన్నారు.

ముస్లిం సోదరులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

– ముస్లింల పలు అంశాలను సమస్యలను,అభివృద్ధి గురించి చర్చించిన ఎమ్మెల్యే

బనగానపల్లె,జూలై3,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో పట్టణ ముస్లిం సోదరులతో కలిసి పట్టణంలోని పలు అభివృద్ధి పనులు,సమస్యల గురించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ముస్లింలకు షాదిఖానా ఏర్పాటు గురించి మరియు ఉర్దూభవన్ అన్యాక్రాంతం కాకుండా వాటి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముస్లిం సోదరులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు.అంతేకాకుండా నూతన షాదిఖానాను ఎక్కడ ఏర్పాటు చేయాలని ముస్లిం సోదరుల సలహాలు,సూచనలు ఈ సందర్భంగా తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదరులు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ సమీపంలో షాదిఖానా ఏర్పాటు చేయాలని ప్రశాంతమైన వాతావరణం ఉండేటట్లు స్థలాన్ని కేటాయించాలని ముస్లిం సోదరులు తెలిపారు. అలాగే పాతబస్టాండ్‌లోని ఉర్దు భవన స్థలం అన్యాక్రాంతం కాకుండా దాని అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి పలువురు ముస్లిం సోదరులు తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ షాదిఖానా నూతనంగా నిర్మాణం చేపట్టడానికి రూ.1.20కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని కాబట్టి ముస్లిం సోదరులతో కలిసి వారి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని షాదిఖానా ఏర్పాటు ఎక్కడ చేస్తే ముస్లింలకు బాగుటుందని అనే అంశాల పై సోమవారం పట్టణంలోని పలువురు ముస్లిం సోదరులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. షాదిఖానా కమిటీ ద్వారా రూ.30లక్షలను మళ్లీ విత్‌డ్రా చేసుకున్న మాజీ ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.ముస్లిం సోదరుల మీద కేవలం కపట ప్రేమను మాత్రమే చూపించడం జరుగుతుందని నిజమైన కష్టపడే నాయకుడు ఎవరని ముస్లింలు గుర్తించాలని ఆయన తెలిపారు.తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత బనగానపల్లె పట్టణంలోని ఈద్గా స్థలం అన్యాక్రాంతం కాకుండా ఆనాడే రూ.30లక్షలతో ప్రహరిగోడ నిర్మాణం చేపట్టి ఈద్గా స్థలం అన్యాక్రాంతం కాకుండా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఏ.శివరామయ్య,షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్,అత్తార్ జాహిద్ హుస్సేన్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,ఖాన్ రైసిమిల్ యజమాని ఇర్ఫాన్,జమాతే ఇస్లామిక్ సభ్యులు షబ్బీర్ హుస్సేన్,అరాఫత్,కూరగాయల రహిమాన్,బూత్ కమిటీ కన్వీనర్ అల్లీ హుస్సేన్,పట్టణ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో ప్రత్యేక శైలీ కనబరిచిన కలెక్టరు

–సమస్యలను శాఖల వారిగా విభజించి వినూత్నంగా శ్రీకారం

నంద్యాల విద్య, జూలై 3, ప్రభాతవార్తః జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. జిల్లా నలమూలల నుంచి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి వందలాది మంది ఫిర్యాదులను ఇచ్చేందుకు కలెక్టరు కార్యాలయనికి తరలివస్తున్నారు. ఈసందర ్భంగా వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు నూతనంగా పరిష్కారాలు చూపడానికి ఒక కొత్త ప్రణాళిను రుపొందించారు. జిల్లాలోని శాఖల వారిగా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీస్, పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి ఇరిగేషన్, సర్వే డిపార్టుమెంటు ఐసిడిఎస్, హౌసింగ్, ట్రెజరీకు సంబంధించిన పలు సమస్యలను నేరుగా జిల్లా కలెక్టరు దగ్గరకు కాకుండా ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో టేబుళ్ళను వేసి నియమించారు. ఆర్జీదారులు తమ సమస్యలను ఏశాఖకు సంబంధించినది అయితే ఆ శాఖ వద్ద రిజిష్టర్ చేసుకొని రసీదును పొందవచ్చు. రిజిష్టర్ చేసుకున్న అనంతరం సమస్యను జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లడం సాధ్యమయ్యేంతవరకు సమస్య అక్కడికక్కడే పరిష్కరించడం జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. ఆర్జీదారుడు ఇచ్చిన ధరఖాస్తు ఏవరిదగ్గర నిలిచిపోయింది. కారణమేమి వంటి అంశాలను తెలుసుకోవడానికి నూతన పద్దతిలో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీని వల్ల సమస్యలు పరిష్కరించడమే కాకుండా ఆర్జీ ఇచ్చిన ధరఖాస్తుదారుడు సంతృప్తి చెందే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. జగనన్న సురక్షకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను అన్నింటిని క్లియర్‌చేసేందుకు అధికారులకు ప్రత్యేకమైన సూచనలు ఇచ ్చారు.ఇందులో అన్నిశాఖలకు చెందిన జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇల్లు ఆనందం : ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

తుగ్గలి,జూన్ 3,ప్రభాతవార్త : అర్హులైన వారికి నవరత్నాల పాలనతో ప్రతి ఇల్లు ఆనందమయంగా నెలకొందని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పగిడిరాయి సచివాలయ పరిధిలోని బొల్లవాని పల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు మాజీ జడ్పిటిసి జగన్నాథ్‌రెడ్డి,ఎంపిపి ఆదెమ్మ,సర్పంచ్ సొజన్య,సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు,రంగన్న,ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్‌రెడ్డి,వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ నవరత్నాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకుంటూ సంక్షేమ బావుటాను అందచేశారు. అలాగే ప్రజలు ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగేళ్లలో పేదప్రజలకు కోట్ల రూపాయలను నవరత్నాల పథకాల ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. రాబోయే ఎన్నికల్లో సిఎం జగనన్నకు ప్రతిఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్,మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వినర్ హనుమంతు, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హుస్సేన్,వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,రాతన మోహన్‌రెడ్డి,ఉమా మహేశ్వర్‌రెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,రామకొండ సుధాకర్‌రెడ్డి, నాగభూషణం రెడ్డి,రంగనాథ్‌రెడ్డి,హనుమంతరెడ్డి,శభాష్‌పురం రాఘవరెడ్డి,నునసరాల రంగారెడ్డి,భీమనాయక్,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

అహోబిలంలో గురుపౌర్ణమి వేడుకలు

ఆళ్లగడ్డ, జూలై 3, ప్రభాతవార్తః అహోబిలంలో బెస్త, గంగపుత్ర అన్నదాన సత్రం మత ్స్యకార సంక్షేమ సమితి వారి అధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు గొడుగు హరికిషకుమార్ అధ్యక్షతన గురుపౌర్ణమి సందర్భంగా వ్యాసపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా అది గురువు వ్యాసభగవానుని కీర్తిస్తు వ్యాస సహస్రనామాలు పఠించారు. లోకానికంతటికి జ్ఞా ్నాన్ని అందించిన గురువు కావున వ్యాసుని జన్మదినం అయిన అషాధశుద్దపౌర్ణమి నాడు గురుపౌర్ణమి జరుపుకోవడం అచారమయిందని అనవాయితీగా జరుపుకోవడం జరిగింది. వేదాలను నాలుగు భాగాలుగా విభజించడం వల్ల వేద వ్యాసుడయ్యాడని వేదాలతో పాటు మహాభారతం, మహాభాగవతం, అష్టాదశ పురాణాలు రచించారని ఆయనను కొనియాడారు. సత్యవతి అనే మత్స ్యకార మహిళకు వ్యాసుడు జన్మించడం వల్ల వ్యాసపౌర్ణమిని యావత్ భారతదేశంలోని మత ్స ్యకారులందరు ప్రతిసంవత ్సరం పండుగ జరుపుకోవడం అనవాయితీ. ఈకార్యక్రమంలో గొడుగు నారాయణ, శివ, శేఖర్, చంద్ర, సంజీవ, వంశీ తదితర గంగపుత్రులు పాల్గొన్నారు.

నాడు నేడు కింద విద్యారంగంలో సమూల మార్పులు



ముక్కమల్ల(కోవెలకుంట్ల),జూలై 3,ప్రభాతవార్త : జగనన్నసురక్ష కార్యక్రమము ద్వారా అర్హులైన అందరిక కులము,మతము పార్టిలకుయ అతీతంగా సంక్షేమము అందిస్తున్నామని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా సోమవారము సాయంత్రము సంజామల మండలంలోని ముక్కమల్ల గ్రామంలో నిర్వహించారు.ఇందులో కాటసాని ఇంటింటికి తిరుగుతూ వైయస్ఆర్ ప్రభుత్వం సంక్షేమ పలాలు అందాయా లేదా ఒక వేళ అర్హులై కూడ అందక పోతే ఎందు వల్ల అందలేదని అదికారులను ప్రశ్నిస్తు ప్రజలకు అక్కడిక్కడే పరిసా ్కరము కూడా చూపుతున్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యలను ప్రజలతోనే నేరుగా తెలుసు కోవడము జరిగింది.నెల రోజుల పాటు జగనన్న సురక్ష కార్యక్రమము ద్వారా ప్రభుత్వ పథకాలు లబ్దిపొందని లబ్దిదారులకు సంక్షేమ పథకాలు లబ్దిచేకూర్చేటట్టు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్ఎ కాటసాని అదికారులకుఆ దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టి ప్రదానకార్యదరి : గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి, యంపిఓ నాగకుమారు, నట్టకొత్తూరు సర్పంచు రవిప్రకాశ్‌రెడ్డి, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

కర్నూలు రూరల్,జూన్ 5,ప్రభాతవార్త : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బి తాండ్రపాడు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు కుల దృవీకరణ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,ఆదాయ,సిసిఆర్ఎస్ తదితర దృవీకరణ పత్రాలు ప్రజలకు ఉచితంగా అందచేసినట్లు తెలిపారు. జగనన్న సురక్ష కార్య క్రమం నెలరోజుల పాటు జరుగుతుందని ప్రజలకు ఇంకా ఏవైనసమస్యలు కానీ లేదా ఏదైన దృవీకరణ పత్రాల సమస్యలు ఉంటే సచివాలయంలో ఉచితంగా పొందవచ్చని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,కర్నూలు రూరల్ తహశీల్దార్ శివరాముడు,మండల జడ్పిటిసి ప్రసన్నకుమార్,మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,వైస్ ఎంపిపి నెహెమ్యా,ఎంపిడిఓ ఆజంఖాన్,ఈఓఆర్డి నాగేశ్వం రెడ్డి,బి తాండ్రపాడు మాజీ ఎంపిటిసి చిన్న లక్ష్మన్న,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సాయి ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు

బనగానపల్లె,జూలై3,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని గురుపౌర్ణమి వేడుకలను ప్రజలు సోమవారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.ఆషాఢ పౌర్ణమి రోజున వ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకుని గురుపౌర్ణమి వేడుకలను జరుపుకోవడం అనాదిగా,సాంప్రదాయంగా వస్తుంది.ఇందులో భాగంగా సోమవారం గురుపౌర్ణమి వేడుకలను బనగానపల్లె పట్టణంలోని శ్రీ ఆంజనే యస్వామి ఆలయం నందు గల షిరిడి సాయి మందిరం,అవుకు రహదారిలో గల ఎస్సార్బీసీ కాలనీలో షిరిడి సాయి మందిరం,యాగంటిపల్లె రహదారిలోని షిరిడిసాయి సేవాశ్రమం,నందవరం,కైప తదితర గ్రామాల్లోని సాయి మందిరా లు,నందవరం శ్రీ సదానందాయోగి ఆశ్రమాల్లో గురుపౌర్ణమి వేడుకలు అంబరా న్నంటేలా భక్తులు నిర్వహించారు.గురుపౌర్ణమిని పురస్కరించుకుని సాయి ఆల యాల్లో ఉదయం నుంచి బాబాకు పాలాభిషేకాలు,వివిధ హారతులు భక్తులు నిర్వహించారు.సాయినామా పారాయణం,పల్లకిసేవ నిర్వహించారు .బనగాన పల్లె నియోజకవర్గం బీజేపీ నేత ఎం.శ్రీనివాసులు ఆయన సతీమణి ప్రమీలా అవుకు మార్గంలో శ్రీ షిరిడి సాయి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమా ల్లో పాల్గొన్నారు.శ్రీనివాసుల దంపతులు భక్తులకు అన్నదాన వితరణ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన దత్త భక్తులు,సాయి భక్తులు అధిక సంఖ్యలో తరలివ చ్చి బనగానపల్లె పట్టణంలోని గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దు..

:- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఆదోని రూరల్,జూలై 3,ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండ ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా అధికారులు స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పూర్తయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి గోవిందసింగ్,డిఎల్‌పిఓ నూర్జహాన్,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ,బిసి వెల్ఫేర్ లక్ష్మి నారాయణ,ఎస్‌సి వెల్ఫేర్ సుధాకర్,మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ జోక్యంతో అక్రమ గోడ నిర్మాణం తొలగింపు

మిడుతూరు, జూలై03, ప్రభాతవార్త ; మండలంలోని జలకనూరు గ్రామంలో ఒక వీధిలో తిరగడానికి ఇబ్బందికరంగా ఉండే విధంగా అక్రమ గోడ నిర్మాణ సమస్యపై ఎస్ఐ మారుతిశంకర్ వెంటనే స్పందించడంతో సమస్య అక్కడికక్కడే పరిష్కారమయ్యింది. గ్రామంలోని ఆ వీధిలో అందరూ బంధువులే. అయితే ఆ వీధిలోని షేక్‌పాత్రుమియా, హుసేన్‌మియా, షేక్ అబ్దుల్‌సత్తారు, షేక్‌శాలి బాషాలతో పాటు మరికొందరు వ్యక్తుల జోక